సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

శుక్రవారం 31 జనవరి
2025 , పేజీలు 07

# అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు

## యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పథకంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాలు, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన త్రాగునీరు, మూత్రశాలలు, బాలికల మూత్రశాలలు, విద్యుదీకరణ, గదులు, ఇతర మరమ్మత్తుల పురోగతిపై మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

స్వచ్ఛందంగా రక్తదానం చేయడం

## అభినందనీయం





**అమంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రహదారి ప్రమాదాలు, తలసేమియా, గర్భిణులు, అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టి కన్వెన్షన్ హాల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కంటి పరీక్షల శిబిరానికి డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. 40 సం.లు వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలనితెలిపారు.

మిగితా2లో

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే

## విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై

అవగాహన కార్యక్రమం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బేటి బచావో బేటి పడావో మాసోత్సవాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వచ్చేనెల 1 వ తేదీ నుంచి, అధికారుల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించబోతున్నట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

మాఘ మాసంలో

## “చలి”

బోనాలు ప్రారంభం



**లక్ష్మణచందా,సూర్యమేజర్ న్యూస్**

మండలంలోని పలు గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో “చలి” బోనాలు సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మాఘమాసం అమావాస్య నాడు రాత్రికి కొత్త కుండలో (తొలి వరిపంట కొత్త బియ్యం) తో బోనం వండి తెల్లవారుజామున ప్రతి అమ్మవారి ఆలయాలలో చలి బోనాన్ని సమర్పిస్తుంటారు. అమావాస్య రోజున ముఖ్యంగా బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు వంటి వారు తొలి బోనాలు సమర్పించడం ఆనవాయితీ,తర్వాత వచ్చే ఆదివారం ప్రతి ఒక్కరూ చలి బోనాన్ని అమ్మవారి ఆలయాలలో సమర్పిస్తారు. ఈ పండుగలో మహిళలే ప్రధాన పాత్ర వహించడం జరుగుతుంది.

పునరావాస గ్రామాల ప్రజలకు

## మౌలిక వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

పునరావాస గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కడెం మండలంలోని కొత్త మద్దిపడగ పునరావాస గ్రామాలు మైసంపేట్, రాంపూర్ ప్రజలకు కల్పిస్తున్న వసతులపై గ్రామస్తులు, అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబందించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామస్తులకు కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్, అటవీ శాఖ అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆనాగోబా జాతరలో అట్టహాసంగా

## సాంస్కృతిక కార్యక్రమాలు

**అదిలాబాద్ ( ఇంద్రవెల్లి:) ,మేజర్ సూర్య న్యూస్**



ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువైన నాగోబా దేవాలయంలో గురువారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్త ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం అధికారులు మెస్రం వంశీయులతో కలిసి ముందుగా నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం జ్యోతి ప్రజలని చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈసందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాక వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో ఎంతో ఆకట్టుకున్నాయి . నాగోబా చరిత్ర ఆదివాసీల ఆచారాలు సంస్కృతీ సంప్రదాయాలపై కళాప్రదర్శన నిర్వహించారు. అలాగే జాతర సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాక వివిధ రాష్ట్రాల నుండి మెస్రం వంశీయులు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజలు భారీగా పల్గొనడంతో పోలీసు అధికారులు భారీబందోబస్తును ఏర్పటు చేసారు. కార్యక్రమములో అధికారులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తి సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో చేపట్టిన 4 కాంపోనెంట్ పనులు ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలల నిర్మాణం, విద్యుదీకరణ, గదుల మరమ్మత్తు పనులను 100 శాతం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పూర్తి అయిన పనుల మేరకు మాత్రమే ఎం. బి. లో రికార్డులు పూర్తిచేసి బిల్లుల కొరకు సమర్పించాలని తెలిపారు. ప్రతి పనికి ఫోటో,క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు, మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారి సంతకం చేసిన ధ్రువపత్రాన్ని జతపరిచి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రతి మండల కేంద్రంలో మార్కెట్ ప్రాంతాలు,బస్సు స్టాపులు, జన సమూహం అధికంగా ఉండే ప్రాంతాలలో అనువైన స్థలాలను ఎంపిక చేసి కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని తెలిపారు. వివిధ పనుల నిమిత్తం మార్కెట్ కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మూత్రశాలలు ఉపయోగపడతాయని, పనులు దళిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే వేసవికాలంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రజలందరికీ సరఫరా చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బంది ఉన్న గ్రామాలు, నివాస ప్రాంతాలను గుర్తించి నివేదిక అందించాలని, నూతన బోరు బావులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీటి వనరులను గుర్తించి పూర్తి వివరాలతో జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం క్రింద వేసవికాలంలో ప్రతి గ్రామానికి త్రాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, పంచాయితీ ఇంజనీరింగ్ ఈ. ఈ. ప్రభాకర్, విద్యా శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛందంగా రక్తదానం చేయడం

# అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహన తనిఖీలలో డ్రంక్ & డ్రైవ్లో దొరికినట్లయితే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 18 సం.లు నిండని వారికి, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ. రంజిత్, ఎ.ఎం.వి.ఐ. ఖాసీం, సూర్యతేజ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు చందూరి మహేందర్, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ రహదారిపై

# ప్రమాదాల నియంత్రణ అనివార్యం

## - అందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జనవరి 30, సూర్య మేజర్ న్యూస్

జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణ, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులు, గ్రామస్తులతో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి పై ప్రమాదాల నియంత్రణకు వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకై అధికారులందరితో ఇప్పటికే పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన సంబంధిత అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిందన్నారు. సంబంధిత అధికారుల నుంచి వై జంక్షన్ సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరాలను తెలుసుకున్నారు. త్వరితగతిన గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్ టి ఓ దుర్గా ప్రసాద్, సోన్ తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








### అహింసా మార్గంలో స్వాతంత్రం సాధించిన

# మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్,30 జనవరి సూర్య మేజర్ న్యూస్**

అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులతో కలిసి స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగాలతో అసువులు బాసిన మహనీయులను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ సంకెళ్ల నుండి అహింసా మార్గంలో అలుపెరగని పోరాటం చేసి సత్య దీక్షతో స్వాతంత్రానికి కృషి చేసిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ దేశానికి జాతిపితగా చిరస్మరణీయులని అన్నారు. మహాత్మ సత్యం, అహింస మార్గాలను ఆచరించి మనందరికీ ఆదర్శంగా నిలిచారని, మహాత్ముడు చూపిన సన్మార్గంలో ముందుకు వెళుతూ దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఇచ్చిన హామీలు నెరవేర్చాలని

# గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వినతి

**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహం వద్ద కొంతసేపు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ ఎంపీపీపి శభాష్ రావు, నాయకులు గణేష్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



### ఆట పాటలతో ఆరోగ్యంపై అవగాహన

**వాంకిడి జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గోయేగాం, బంబార, చౌపన్ గూడ గిరిజన గ్రామాల్లో గురువారం సాంస్కృతిక గిరిజన కళాజాత కళాకారులు ఆరోగ్యం, వ్యాదులు, తీసుకోవాల్సిన జాగ్రాత్తలపై ఆట, పాటలతో అవగాహన కల్పించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గోండి, కొలాం, మరాఠి, తెలుగు భాషల్లో కళాజాత నిర్వహించారు. మాత, శిశు సంరక్షణ, మలేరియా, డెంగీ, కుష్టు వాద్యుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాదులు. దోమల వ్యాప్తిని అరికట్టడం వంటి అంశాలను పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈఎంవో వాసుదేవ్. హెచ్ఐవో రవిదాస్, ఎంఎల్డీచ్పి రియాజ్, కళాజాత బృందం సభ్యులు మోహన్ నాయక్. పురుషోత్తం, సురేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని వందలాది పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఫంక్షన్ హాల్స్ లో శుభకార్యాలకు లక్షలు ఖర్చు చేయలేని పరిస్థితిలో ఉన్నాయని,అదేవిధంగా వెనుకబడిన కులాలకు చెందిన మహిళల అభివృద్ధికి ప్రభుత్వం వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణలో అందిస్తున్నాయని, నాయి బ్రాహ్మణ మహిళలు వివిధ రంగాలలో శిక్షణలు పొందేందుకు సంఘ భవనం ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించడం జరిగిందని తెలిపారు.



సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, పట్టణ అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజ్జి గిరి శ్రీనివాస్, కోశాధికారి తంగళ్ళపల్లి శ్రీనివాస్, సంఘం సీనియర్ నాయకులు సంధిల్ల శంకర్, తూముల రాజేశం సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**తిర్యాని జనవరి 30 సూర్య మేజర్ న్యూస్**
హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని తిర్యాని మండల బిఆర్ఎస్



పార్టీ నాయకులు అన్నారు. గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 420 హామీలను ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు గడిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదంటూ గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. దేశంతో పాటు రాష్ట్రంలో ఉన్న డూప్లికేట్ గాంధీ లకు ఇచ్చిన హామీలను అమలుపరిచే మంచి బుద్ధిని ప్రసాదించాలని గాంధీ మహాత్ముని కోరుకున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తుందని విమర్శించారు. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అందిస్తామని మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం పట్ల అర్థమేముందోననీ ప్రశ్నించారు. మారుమూల మండల మైన తిర్యానీలో ఎన్నో ఆదివాసి ప్రాంతాలు ఉన్నాయని మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు పథకాలు వర్తించగా వెంటనే ప్రభుత్వం ఆదేశాలు జారీచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ పేరుతో పథకాలను ఆపే ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారని,అది ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటమి తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, బుర్ర రమేష్ గౌడ్ పోలస రమేష్, దుస్స మధుకర్, పులి చందు,సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్, బొడ్డు రవీందర్ రవి భీమ్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో
# నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో





**ఇచ్చోడ,జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని పలు గ్రామాలలో నిర్వహించిన నర్సరీలను, గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కొండ లక్ష్మణ్ ఆయా గ్రామాల్లో నర్సరీలను,స్మశాన వాటికలను పరిశీలించారు. వేసవి ఎండలు ముదిరినందున మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు విడతలుగా నీటిని అందించాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. నర్సరీలో ఎన్ని మొక్కలను సిద్ధం చేస్తున్నారు.ఏ ఏ రకాల మొక్కలను పెంచుతున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలను కొత్త మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు.నర్సరీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.స్మశాన వాటికలను సందర్శించిన ఆయన స్మశాన వాటికల పరిసరాల్లో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం జిల్లా ఏటిగూడ గ్రామంలో క్షుద్రపూజల కలకలం

**కౌటాల, సూర్య మేజర్ న్యూస్**
హీటి గుడలో క్షుద్రపూజలు కలకలం పై కౌటాల మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సిఐ ముత్యం రమేష్ వెల్లడించారు.బెజ్జూర్ మండలములోని ఏటిగూడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుల ఆచారం ప్రకారము శవమును గ్రామ శివారులోని వారి పత్తి చేనులో పూడ్చి పెట్టారు.గుప్త నిధుల కోసం 5గురు ఇనుగుర్తి రమేష్,కాసరపు పరమేశ్వర్,ఆత్రం శంకర్,గేడేం రావూజి, గొల్ల రాజు, వ్యక్తులు కలిసి పూడ్చి పెట్టిన శవాన్ని తవ్వి తీశారు,కత్తి తో చేతులు కోసి వున్నవి ఉదయం అటుగా వెళ్లిన వ్యక్తులు చూసి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.ఈ విషయం పై దర్యాప్తు చేపట్టిన సీఐ ముత్యం రమేష్ 5గురు నిందితులను పట్టుకొని విచారణ జరుపగాఅందరూ కలిసి గుప్త నిధులు తవ్వడానికి, క్షుద్ర పూజలు కొరకు శవమును తవ్వి అందులోనుండి 5 బొక్కలు




తీసుకున్నామని వారి నేరాన్ని ఒప్పు కున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బీ సీ రాజకీయ యుద్ధ భేరికి తరలిరండి

### - రాష్ట్ర బీ సీ జే ఏ సీ కన్వీనర్ రవి

**లక్షెట్టిపేట, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**
ఫిబ్రవరి 2 న హలో బీసీ - చలో వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరికి బీసీలందరూ తరలి రావాలని తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్



కళ్యాణం రవి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్లో బీసీ రాజకీయ యుద్ధ భేరి పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు.తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఇప్పటికైనా బీసీల డిమాండ్స్ నెరవేర్చుకోవాలన్నారు.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పించాలన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ రద్దు చేయాలన్నారు.బీసీ ల రక్షణకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్నారు.ఫీజు రియింబర్స్మెంట్, పరిశ్రమల స్థాపనకు సహకరించాలన్నారు. అంతేకాకుండా పేద బీసీ లకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్,గొల్లకూర్మల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజన్న యాదవ్,జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్,నాయకులు పాదం శ్రీనివాస్,జిన్ని వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపు బాగు చేయించాలని కార్యదర్శికి వినతి

**చింతలమానేపల్లి,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**
మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో బారెగూడా 6వ వార్డులో ఉన్న చేతి పంపు గత వారం రోజుల క్రితం చెడిపోవడంతో గ్రామస్థులకు మంచినీటి కొరత ఏర్పడింది. భారెగడ గ్రామంలో ఒక్కటే



చేతి పంపు ఉండి చెడి పోవడంతో గ్రామస్థులు మంచి నీళ్ళకోసం నానా ఇబ్బందులూ పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు.చేతి పంపును మరమత్తులు చేయించి గ్రామస్థులకు త్రాగు నీరు అందేలా కృషి చేయాలని కార్యదర్శిని కోరారు. వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి మెకానిక్ ను పిలిపించి చేతి పంపును రిపేర్ చేయిస్తామని హామీ ఇచ్చారు.

# వీధి దీపాలను పట్టించుకునే వారే లేరు

**బెజ్జూర్,జనవరి 28,సూర్య మేజర్ న్యూస్:**
బెజ్జూర్ మండలంలోని గబ్బాయి గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాము



చీకట్లో బయటికి వెళ్లాలంటే ఎంతో భయంతో వెళ్లాల్సి వస్తోందని అన్నారు.బయట పాములు,తేళ్లు కుట్టినట్లయితే తమకు దిక్కు ఎవరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు తాము ఇంటి పన్నులు వసూలు చేసేటప్పుడు మాత్రమే గుర్తు వస్తున్నామని తరువాత గ్రామాన్ని ఎవరూ తొంగి కూడా చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.తమ గ్రామ పంచాయతీ అధికారులు ఎవరు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు బాగు చేయాలని వారు కోరుతున్నారు.

# అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సహకారంతో పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వారి సహాయ సహకారాలతో, పట్టణంలోని నజీర్ సౌండ్ సిస్టం సారధ్యంలో పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా సింగరేణి ఏరియా జిఎం.దేవేందర్, మండల తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, విద్యా అధికారి శ్రీనివాస్,సీఐ శశిధర్ రెడ్డి,ఎస్సై ఎస్ రాజశేఖర్ లు హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని,క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ సమయపాలన క్రీడస్ఫూర్తి అలవడుతుందని, క్రీడా స్ఫూర్తి ద్వారా విద్యార్థులలో తమ నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధికమించగలరని వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టీ షర్ట్స్‌తో పాటు టోర్నమెంట్‌కు సహాయ సహకారాలు అందించిన మంచిర్యాల అంజని పుత్ర రియల్ ఎస్టేట్స్ ఎం.డి పిల్లి రవిని అధికారులు శాలువాతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పెరిక శ్రీకాంత్,హబీబ్,ఖలీల్,రాంవేణు,చంటి,గుల్షన్, హబీబ్,సమీర్ చంటి, గుల్షన్, ప్రసాద్, హనిఫ్, వినయ్, అభికాలే, సమీర్, నజీర్ సౌండ్ సిస్టం కార్యక్రమనిర్వాహకులుతదితరులుపాల్గొన్నారు.

# సామాజిక అభివృద్ధి మనందరి బాధ్యత

## - అంబేద్కర్ సంఘ నాయకులు భూపెల్లి మల్లేష్

**లక్షెట్టిపేట, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**

సమాజ మార్పు మనందరి బాధ్యత అని అంబేద్కర్ సంఘం నాయకులు భూపెల్లి మల్లేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ అనే స్వచ్ఛంద సంస్థలో 10 సంవత్సరాల నుండి సేవ చేసి, బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు స్వీకరించిన తొగరు రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. యువత తమ కాళ్ళపై తాము నిలబడాలని,



ఆర్థికంగా నీలాదొక్కు కున్నపుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నేటి ఏఐ కాలంలో సమాజ సేవ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. సామజిక సేవ చేసే వారికి తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, ఏజీపీ వేల్పుల సత్యం, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, తోటపల్లి మహేందర్,దేవి బీమయ్య, అలుగునూరి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, అడ్లూరి శివ కుమార్, పెండెం సత్తయ్య, చాతరాజు రాజశేఖర్, దుంపల భాస్కర్, కడమండ్ల సుధాకర్, గుర్రం రమేష్, అసాది జయరాజు, వెంకటేష్ , కోడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


### వెనుకబడిన పదవ తరగతి విద్యార్థుల పట్ల

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు

**సోన్, జనవరి 30 సూర్య మేజర్ న్యూస్:**

రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, వెనుకబడిన




విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు అన్నారు.సోన్ మండలంలోని సిద్దుల కుంట గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రార్థనకు హాజరయ్యారు. ప్రత్యేక తరగతులను పరిశీలించారు .ఈ సందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ,ప్రతి సబ్జెక్టులో ఎన్ని చాప్టర్లు ఉన్నాయో అడిగి సమాధానం రాబట్టారు. ప్రతి సబ్జెక్టులో సిలబస్ అయినదో లేదో అడిగి, 100% సిలబస్ అయిందని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి 100% ఉత్తీర్ణతను సాధించాలని ఎస్ ఎస్ సి ఫలితాలలో నిర్మల్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో నిలపాలన్నారు. పదవ తరగతి పదవ తరగతి విద్యార్థులను ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు.సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత పాటించాలని, తాజా ఆహార పదార్థాలను , ఉపయోగించాలని మెనూ ప్రకారం వంట చేయాలని వంట కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పరమేశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. హరీష్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**రామకృష్ణాపూర్, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం



డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మాయమాటలతో వంచించి అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు గడిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు పరచడం లేదని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరుతో విసుగుచెంది రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేవెల్లి ఓదేలు, అనిల్ రావు, జిలకర మహేష్, మూర్తి, పోగుల మల్లయ్య, రామిడి కుమార్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**

రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎం.భగవాన్ దాసు విద్యపీఠం ద్వారా భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సంభద్ర వాటిక పులేనగర్ పాఠశాలకు వచ్చి పది రోజుల పాటు విద్యార్థులకు కాలిగ్రఫీ, ఇటాలిక్ హ్యాండ్ రైటింగ్ పై అవగాహన కలిగించి శిక్షణను అందించారు.విద్యార్థులందరూ చేతిరాతను ఎంతో చక్కగా అభివృద్ధి చేసుకున్నారు.ఈ సందర్భంగా వీరిని పాఠశాల తరఫున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్, అకాడమిక్ ఇన్చార్జి సట్ల పోతన్న, పాఠశాల ఆచార్యులు,విద్యార్థులు ఉన్నారు.




## మున్సిపల్ కమిషనర్‌గా జగదీశ్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**నిర్మల్ జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా జగదీష్ గౌడ్ గురువారం సాయంత్రం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన మొహమ్మద్ ఖమర్ అహ్మద్ రాయికల్‌కు బదిలీపై వెళ్లారు. జగిత్యాల జిల్లా రాయికల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ గౌడ్ ను ప్రభుత్వం ఇటీవల నిర్మల్ కమిషనర్‌గా బదిలీ చేసింది. కమిషనర్ జగదీష్ గౌడ్ కు మేనేజర్ షమీం అహ్మద్,డిఈ హరి భువన్, ఆర్ వో అనుఫ్ కుమార్, అహ్మద్ ఖాన్ తదితరులు స్వాగతం పలికారు.



### ఐఎన్టియుసి ఆధ్వర్యంలో

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**మందమర్రి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల కొత్తగూడెం లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులను, కార్మికులను ఐఎన్టీయుసీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం కేకే 5 గనిపై గని ఫిట్ కార్యదర్శి బీమారపు సదయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేస్తూ ఉద్యోగులను ప్రోత్సహిస్తున్నదని, వీరిని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగులందరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. 135 సంవత్సరాల చరిత్ర గల సింగరేణినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని సింగరేణి బ్లాకులను ప్రైవేటీకరణ చేయడం సింగరేణికి కొత్త గనులు రాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, దీనిని అడ్డుకునేందుకు



యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసి సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణికే ఇవ్వాలని కోరిన విషయాన్ని, సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలంపాటను నిరసిస్తూ వినిపించిన నిరసన గలాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేయడం, ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయడం, కొత్త గనుల కోసం యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సెక్రటరీ అలుగుల రవి, మహిళా విభాగం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షురాలు కల్పన, నాయకులు మోత్కూరి రాజేందర్, భూమయ్య, కండే రాజ్ కుమార్, గాదం జనార్ధన్, సురేష్, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 420 రోజులు గడిచినా 420 హామీలు అమలు కాలేదు

**మందమర్రి,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 420 రోజులైనా ఆ పార్టీ ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు అమలు కాకపోవడంతో420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని యాపల్ ప్రాంతంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో 42 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బిఆర్ఎస్ నాయకులు మహాత్మ గాంధీ వర్ధంతి



సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జె రవీందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి, అధికారమే పరమావధిగా అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టిబిజికెఎస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రదాన్యత

## - సింగరేణి గుర్తింపు సంఘంతో స్ట్రక్చర్ సమావేశం- జిఎం జి దేవేందర్

**మందమర్రి,జనవరి30,సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రదాన్యత ఇస్తుందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. గురువారం జిఎం కార్యాలయంలో కార్మిక సమస్యలపై జిఎం దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యూనియన్‌తో జరిగిన 3వ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం పలు కార్మిక సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్ళారు. కాసిపేట-2 ఇంక్లైన్ లో ఫ్యాన్ ఆపరేటర్, మేగజైన్ రూం నిర్మాణం, మ్యాగజైన్ రూమ్ కి కంప్యూటర్, కాసిపేట-1 ఇంక్లైన్‌లో స్కావెంజర్ పోస్టింగ్, కాసిపేట-1,2 గనుల్లో ఓపెన్ రెస్ట్ హాల్స్ నిర్మించాలని, కెకె ఒసిపి లోఫర్నిచర్, లాకర్ సౌకర్యం కల్పించాలని, సోమ గూడెంలోని భరత్ కాలనీలో కొత్త డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రామకృష్ణాపూర్ స్టేషన్ రోడ్ లోనీ కమ్యూనిటీ హాల్‌లో కుకింగ్, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా



రక్షణ అధికారి రవీందర్, ఇంజనీర్ వెంకట రమణ (ఇ&ఎం), కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సురేష్ (డివైజిఎం, ఇ&ఎం), డివైపిఎం మైత్రేయ బంధు, కృష్ణారెడ్డి (ఎస్ఇ, ఇ&ఎం), సివిల్ ఎస్ఈ రాము, ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సుదర్శన్, సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన చెన్నూర్ ఎమ్మెల్యే

**రామకృష్ణాపూర్, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. స్థానిక ఠాగూర్ స్టేడియం ముందు గల గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఈ సందర్బంగా



వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ. ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకోవాలి,గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలని,దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసి సత్యం,అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడుగా పేర్కొన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడు ఈ సందర్బంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం గాంధీ విగ్రహానికి చుట్టుపక్కల మొక్కలు నాటారు, ఈ వర్ధంతి వేడుకల్లో టి పి సి సి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య,అబ్దుల్ అజిజ్, నీలం శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, రాజేష్, శివ కిరణ్, ప్రేమ్ సాగర్,కొక్కుల సత్యనారాయణ,కట్ల రమేష్,లాడెన్,పలిగిరి కనకరాజు,కుమార్ గౌడ్,పుల్లూరి కళ్యాణ్,గోపు రాజం,మహిళా నాయకురాళ్లు పుష్ప,దీప,శారదా, రాజేశ్వరి, సునీత కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత - రాజేష్ ను సన్మానించిన కాలనీవాసులు

**రామకృష్ణాపూర్, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్‌గా ఆశీర్వదించి అవకాశం కల్పించిన వార్డు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.22వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత రాజేష్ దంపతులు. మంగళవారం సాయంత్రం స్థానిక క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు 22వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత – రాజేష్ లను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 22వ వార్డు కౌన్సిలర్‌గా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీలలో దొంగల భయం ఉన్నప్పుడు దగ్గరుండి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయడం తమకు వెలకట్టలేనీ సంతోషనిచ్చిందీ అని అన్నారు. గెలిచిన వెంటనే కరోనా సమయంలో ఆపదలో ఉన్న వారికి తోడ్పాటు అందించాం..మున్సిపాలిటీ నిధుల ద్వారా సిసి డ్రైన్స్,రోడ్లు, క్రీడా ప్రాంగణం ఓపెన్ జిమ్ చిల్డ్రన్ ప్లే వీధి దీపాలు కరెంటు స్థంభాలు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేపించడం జరిగింది.. ఒక వైపు అభివృద్ధి మరోక వైపు సంక్షేమ పథకాలు అందించడం జరిగింది.భవిష్యత్‌లో కూడా మీ ఆధరాభిమానాలూ ఇలాగే ఉండాలనీ ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్జేడీ

**నిర్మల్ జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం మున్సిపల్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ షహి మసూద్ ఆకస్మికంగా తనిఖీ



చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి డిపార్ట్మెంటు పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అధికారులు సమయపాలన పాటించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట మున్సిపాలిటీ డీఈ హరి భవన్ కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.


## మందమర్రి పురపాలక సంఘం కమిషనర్‌గా తుంగపిండి రాజలింగు

**మందమర్రి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పురపాలక సంఘం కమిషనర్‌గా తుంగపిండి రాజలింగును నియమిస్తు గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న తుంగపిండి రాజలింగును మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకు ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఎన్ వెంకటేశ్వర్లును మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి మండల పురపాలక సంఘం కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

## దిలావర్ పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఎంపిక

**దిలావర్ పూర్ , సూర్యమేజర్ న్యూస్**



మండల బిజెపి అధ్యక్షుడిగా అయిండ్ల నర్సారెడ్డిని ఎంపిక చేసినట్లు బిజెపి జిల్లా రిటర్నింగ్ అధికారి గాజుల ప్రేమేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎంపికైన నర్సారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తన ఎంపికకు కృషిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కావడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో ఆలూర్ యువకుడు

**సారంగాపూర్, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ ఆలూరు గ్రామానికి చెందిన మాన్పురి లక్ష్మణ్ దంపతుల చిన్న కుమారుడు మాన్పురి వినేష్ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి ఎలాగైనా ఉద్యోగాన్ని సాధించాలి అని ధృఢ సంకల్పంతో చదివి ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తూనే ప్రతిభ కనబర్చుచడంతో ఢిల్లీలోని కర్తవ్య పద్ లో నిర్వహించే గణతంత్ర వేడుకల పరేడ్ కు ఎంపికయ్యాడు. వీరికి మండల వాసులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.





## విద్యార్థులు ఆరోగ్యం పై

# శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**తిర్యాని జనవరి 30 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు ఏకాగ్రతతో చదవడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం రాత్రి తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడనే బస చేశారు. గురువారం ఉదయం 4.30 గంటలకు వసతి మైదానంలో విద్యార్థులతో కలిసి యోగ,వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. శారీరక కార్యకలాపాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించు కోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగ, వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, శారీరక శ్రమకు సమయం కేటాయించాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన



దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పంపిణీ చేస్తున్న బూస్ట్ ప్యాకెట్ల గడువు తేదీని పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క

**నిర్మల్ ప్రతినిధి (బాసర న్యూస్) జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

బాసర సరస్వతి అమ్మవారిని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ముధోల్



ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం వసంత పంచమి వేడుకల ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీని ఎండగట్టిన తెరాస నాయకులు

**బోథ్, జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం కాంగ్రెస్



పార్టీ 420 హామీలు ఇచ్చి నేటికి 420 రోజులు పూర్తయిన సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి 420 హామీలు నెరవేర్చాలని బోథ్ తెరాస నాయకులు మెమోరాండం అందజేశారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు, పార్టీ కాంగ్రెస్ఇచ్చిన 420 హామీలు నెరవేర్చేలా వారికి బుద్ధి ప్రసాదించాలని పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేతిలో మోసపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ నారాయణ రెడ్డి, ఉపధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలక రాజు , మాజీ ఆత్మ చైర్మన్ సుభాష్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్ , శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాయల్, యూత్ ప్రసిడెంట్ ప్రవీణ్, బోథ్, సోనాల , కనుగుట్ట గ్రామ అధ్యక్షులు ప్రశాత్ , సోమాన్న , లక్ష్మణ్ మండల నాయకులు రమణ గౌడ్, యానయ్య, రమణ, తదితరు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**


బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్, వేమనపల్లి, నెన్నల్ మండలాల చిరకాల కోరిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయడం జరిగింది. తాండూర్, వేమనపల్లి, నెన్నల్ మారుమూల గ్రామాల విద్యార్థి విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లలకి పై చదువుల కొరకై బెల్లంపల్లి, మంచిర్యాల్, చెన్నూర్ వెళ్లి చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని మండల నాయకులు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో వినతిపత్రం అందజేయగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మూడు మండలాలలో జూనియర్ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వినోద్ అభినందలు తెలియజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని జూనియర్ కళాశాలలో మంజూరు అయ్యేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు మండలాల ప్రజలు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఎం.పి.డి.ఓ. రాధా రాథోడ్ కి ఘనంగా సన్మానం

**లక్ష్మణచందా, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర వేడుకల్లో అవార్డు గ్రహిత లక్ష్మణచందాఎం.పి.డి.ఓ రాధా రాథోడ్‌ని గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి



హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎం.పి.డి.ఓ శ్రీమతి రాధారాథోడ్ నర్సరీల నిర్వహణ, మరియు టాక్స్ కలెక్షన్లు100% పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిలను,ఫీల్డ్అసిస్టెంట్లను ఆదేశించారు.కార్యక్రమంలో ఎం.పి.ఓ.అమిర్ ఖాన్, ఎ.పి.ఒ.ప్రమీల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలోకి వెళ్ళరాదు

**కాసిపేట, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని బుగ్గ గూడ అడవిలో అటవీశాఖ అధికారులు తిరుగుతుండగా పెద్దపులి అడుగులు కనిపించినట్లు తెలిపారు. కావున గ్రామస్తులు ఎవ్వరూ అటవీ సమీప ప్రాంతంలోకి వెళ్లరాదని, చేను పనులు చేసుకునే వారు జాగ్రత్తగా చేన్లలోకి వెళ్లాలని, పశువుల కాపరులు అడవిలోకి వెళ్లరాదని సూచించారు.

## ఎమ్మెల్యే వేడ్మ బొజ్జుపటేల్ పట్ల ఇర్ఫాన్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి

**నేరడిగొండ జనవరి30 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ పై ఇర్ఫాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్ ఖండించారు.గురువారం ప్రధాన్ సమాజ్ సభ్యులు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.ఇర్ఫాన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల మతకలహాలు సృష్టిస్తూ,రెచ్చగొట్టే వ్యాఖ్యలు హేళన చేయడం వల్ల సమాజంలో అణచివేతకు గురవుతున్నారని,ఇప్పటికైనా బొజ్జు పటేల్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగక్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన్ సమాజ్ జిల్లా మండల అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీజీ చిత్ర పటానికి వినతిపత్రం

**వాంకిడి జనవరి 30,సూర్య మేజర్ న్యూస్**


రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటీసీ అజేయ్ కుమార్ అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి, గాంధీజీ చిత్రపటానికి నిరసనలతో కూడిన వినతి పంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాంకిడి మాజీ సర్పంచ్ బండె తుకారాం, అశోక్ మహెూల్కర్, వినోద్, కొండ రవి, తదితరులు పాల్గొన్నారు.



## సుభాష్ సేవలు అభినందనీయం

**ముధోల్:30జనవరి,సూర్య మేజర్ న్యూస్**

మానవసేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రింట్



అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాతరాజు దుర్గ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో అవార్డు గ్రహీత సుభాష్ ను ప్రింట్ అండ్ ఎలక్ట్రినిక్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో తనదైన గుర్తింపు పొంది మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ రావు చవాన్ చేతుల మీదుగా శసకియ సమాజ్ భూషణ్ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సుభాష్‌కు అభినందనలు తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సుభాష్ తెలంగాణతో పాటు మహారాష్ట్రలో చేసిన సమాజ సేవలో అరుదైన గౌరవం దక్కించుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు రాహుల్,శరత్, సునీల్, రమేష్, విజయ్,గంగారెడ్డి, నాగేష్ తోపాటు తదితరులు ఉన్నారు.

## సింగరేణి భవన్‌లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### - మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలన్న సీఎండీ ఎన్.బలరామ్

**బెల్లంపల్లి,జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**

దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించిన మహనీయులందరి త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



### హామీల అమలులో
## ప్రభుత్వం విఫలంవిఫలం
### - గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన



**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**
గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ, హామీలను గుప్పించి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ పెందూర్ మోతీరాం, మాజీ జెడ్పిటిసి సెడ్మకి ధృపతబాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో బీ ఆర్ ఎస్ శ్రేణుల తో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిక్లరేషన్లు , హామీలు, గ్యారంటీల పేరుతోపేర్ల తో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని విమర్శించారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు కొర్రీలు పెట్టి లబ్దిదారులను తగ్గించే ప్రయత్నం విరమించుకోవాలన్నారు.కోవాలన్నారు. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 నుంచని, మరోసారి మార్చి 31 పూటకో మాట మార్చడం తాగదన్నారు. రైతు బంధు 10 వేలు హేళన చేసిన సీఎం రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదని దుయ్యబట్టారు.అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేతవేర్చని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇనుస్, సాంగ్వి మాజీ సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌కు కళాశాల మంజూరుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హర్షం
### - ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**
తాండూర్ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు.గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రావు, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్,లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి తాండూర్ మండలానికి జూనియర్ కళాశాల కావాలని పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్థానిక స్పందించి మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. మండలంలోని విద్యార్థులకు న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. మరి కొద్దిరోజుల్లో రెచిని రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి వర్క్ కి టెండర్,జ్యోతిభాపులే హాస్టల్ కు శాశ్వత భవనం, క్రీడాకారులకు క్రీడా మైదానం,మంజూరుకు ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే వాటి మంజూరు శుభవార్త వింటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాకర్ రావు,సూరం దామోదర్ రెడ్డి, మామిడాల రాజేశం, మద్దికుంట రామచందర్, మసాడి తిరుపతి,పెట్టెం విష్ణు కళ్యాణ్,ఎండి జుబేర్,షేక్ మోమినాలి,పుట్ట శీను,డాక్టర్ శంకర్,ఆయుబ్ ఖాన్,ఆదామ్ ఖాన్,రఫు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ఎల్లారం పోచమ్మ
## విగ్రహ పునఃప్రతిష్టాపన



**బెజ్జూర్,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్:**
బెజ్జూర్ మండలంలోని చిన్న సిద్దాపూర్ శివారులో వెలసిన ఎల్లారం పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆయా గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు,బోనాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు,మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భాజపా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీనాయకులు,భక్తులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### ఆదివాసి గుస్సాడీ
## నృత్యానికి గిన్నిస్‌లో చోటు



**తిర్యాని జనవరి 30 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాని మండలంలోని దంతన్ పల్లి కొలం భీమయ్యక్ గుస్సాడీ బృందానికి గిన్నిస్ బుక్‌లో చోటు లభించింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగీత్ నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఒకే వేదికపై సుమారు 5000 మంది కళాకారులు నృత్య ప్రదర్శన చేయడం, అందులో మండలంలోని దంతన్ పల్లి గ్రామానికి చెందిన గుస్సాడి బృందం కూడా ఉండడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తమ గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించిన ఆత్రం గంగారాం బృందాన్ని మండల ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు అభినందనలతో ముంచెత్తారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న వీరికి అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆత్రం గంగారం మాట్లాడుతూ గిన్నిస్ బుక్ లో చోటు లభించడం తమకెంతో సంతోషంగా ఉందని తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. గతంలో బాహుబలి లాంటి చిత్రాల్లో గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించిన బృందాలలో వీళ్లు కూడా సభ్యులుగా ఉన్నారు.

### బెల్లంపల్లి మాజీ మున్సిపల్
## కౌన్సిలర్‌కు సన్మానం

**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలోని 16వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిగేటి సుజాత– శ్రీనివాస్ ను వార్డు ప్రజలు గురువారం వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వార్డు అభివృద్ధికి సుజాత ఎంతో కృషి చేశారని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంతెన మల్లేష్, జంజర్ల మనోహర్, బి శ్రీనివాస్, రసూల్ షరీఫ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### కేంద్ర టెలికాం సలహా కమిటీ
## సభ్యునిగా బుర్ర రమేష్ గౌడ్



**కడెం,జనవరి 30, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ మంత్రిత్వశాఖ బీఎస్ఎన్ఎల్ సలహ కమిటి సభ్యునిగా బుర్ర రమేష్ గౌడ్ నీ నియమించారు. గురువారం అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ నియామక పత్రాలను రమేష్ గౌడ్ కు అందజేశారు .నియామకానికి కృషి చేసిన అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌కి బుర్ర రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

### కడెం ఎమ్మార్వోను
## కలిసిన కాంగ్రెస్ నేతలు

**కడెం,జనవరి 39, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ ప్రభాకర్ ని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మరియు స్థానిక కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు . ఈ సందర్భంగా మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ , భూషణ్ , రమేష్, బొడ్డు గంగన్న , గాండ్ల శేఖర్, బ్రహ్మ చారి , తదితరులు పాల్గొన్నారు.




### హైదరాబాద్ లో
## అంతర్ జిల్లాల క్యారమ్ టోర్నమెంట్

**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**
ఫిబ్రవరి 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు హైదరాబాదులోని మన్సూరాబాద్ లో మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో 52వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్యారం టోర్నమెంట్ జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి ఆర్.బాలరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.రాజన్న తెలిపారు. రంగారెడ్డి జిల్లా క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని వారు తెలిపారు. పురుషుల సింగిల్స్, డబుల్స్ స్త్రీల సింగిల్స్, వెటరన్ పురుషుల, స్త్రీల సింగిల్స్ విభాగాలలో పోటీలు ఉంటాయని వారు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు ఫిబ్రవరి 11వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించాలని, వివరాలకు 9440010404 మొబైల్లో సంప్రదించాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

### మహాత్మా గాంధీజీ
## వర్ధంతి వేడుకలు

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్**
తాసిల్దార్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా వాంకిడి తాసిల్దార్ రియాజ్ అలీ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. తాసిల్దార్ మాట్లాడుతూజాతిపిత మహాత్మ గాంధీ చూపించిన అహింస మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, , కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### ముదిరిన వరి నారు వేసేటప్పుడు
## మెళకువలు పాటించాలి

**మందమర్రి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**
40 రోజులు దాటిన నారును నాటాల్సి వచ్చినప్పుడు తగిన మార్పులు చేసుకుంటే దిగుబడి తగ్గకుండా చూసుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. గురువారం మందమర్రి మండల పరిధిలోని శంకర్ పల్లి గ్రామ శివారులో వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలకు ముదిరిన వరి నారును నాటే సమయంలో తగిన మెళకువలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరిన వరి నారును నాటుకు వాడుతున్నప్పుడు దగ్గర దగ్గరగా అనగా దబ్బుకు దబ్బుకు మధ్య ఐదు నుంచి ఆరు ఇంచుల దూరం పాటించాలని, ఒక దుబ్బుకు రెండు నుంచి మూడు కుదుల్ల కంటే ఎక్కువ వాడరాదని సూచించారు. అదే విధంగా నారు కొనలను తుంచి నాటు వేసుకొన్నట్లైతే మొగి పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని, ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అంజయ్య, రాజిరెడ్డి, మహిళా కూలీలు పాల్గొన్నారు.

